# ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు కీలకమే

## నాదెండ్ల మనోహర్

తెనాలి, సెప్టెంబర్ 7, ప్రభాత వార్త : ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు కీలకమేనని ప్రజల ఆలోచనా విధానానికి ప్రతిబింబం ఓటు అని చట్ట సభల్లోకి తమ తరుపున ఎవ్వరికి పంపించాలి అనే నిర్ణయం ఓటుపైనే ఆధారపడి ఉంటుందని ఈసారి రాష్ట్రంలో యువత వేసే ఓటు కీలకం కానుందని మొదటి ఓటు బంగారు భవిష్యత్తుకు తొలిమొట్టు కార్యక్రమానుద్దేశించి జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. నా మొదటి ఓటు జనసేనకే అనే ప్రచార పోస్టర్లను గురువారం నాదెండ్ల మనోహర్ తెనాలిలో విడుదల చేశారు. ఈ సందర్భంగా




ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మనోహర్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో యువత ఓటు కీలకం కానుందన్నారు. రాష్ట్రంలో 4లక్షల మంది యువత కొత్త ఓటర్లుగా నమోదయ్యారని వారంతా మొదటి ఓటును తమ భవిష్యత్తును బంగారు మయం చేసే జనసేన పార్టీ వైపు వేస్తారని ఆశిస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో మొదటి ఓటును వినియోగించుకోనున్న యువతలో చైతన్యం నింపేలా జనసేన పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారాన్ని ముమ్మరం చేయనుందన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో చైతన్య కార్యక్రమం నిరంతరాయంగా యువతలోకి తీసుకువెళతామని మనోహర్ అన్నారు. తెనాలి నియోజకవర్గంలో ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన మనోహర్ విద్యార్థులతో మాట మాట కలిపి జనసేనకు ఓటు ఎందుకు వేయాలో విపులీకరించారు. భవిష్యత్ తరాల గురించి ఎంతో ఉన్నతమైన ఆలోచన చేసి పవన్‌కళ్యాణ్ అడుగు జాడలు యువతకు ఎంతో స్ఫూర్తి అన్నారు. ఆయన ఆలోచనలను అందిపుచ్చుకుని యువతరం రాష్ట్రంలో ఉందన్నారు. రాష్ట్రంలో అధికార పక్షం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిపక్షాలపై ఉద్దేశ్య పూర్వకంగా చేస్తున్న దాడులను మనోహర్ ఖండించారు. ప్రభుత్వంలో ఎవరు ఉన్నా పాలసీలు మాత్రం కొనసాగుతాయని ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాలు ఎవరు ఉన్నా వారిని సమర్థిస్తామన్నారు. ప్రతిపక్షాలపై దాడులు చేస్తూ కేసులు పెట్టడాన్ని ఎవరూ హర్షించరని జనసేన తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. టిడిపిపై చేస్తున్న దాడులను, కేసులను తీవ్రంగా ఖండించారు. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బందారు రవికాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ బేగ్, మాజీ కౌన్సిలర్ హరిదాసు గౌరీశంకర్, షేక్ జాకీర్ హుస్సేన్, జనసేన నాయకులు పసుపులేటి మురళీకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు దివ్వెల మధుబాబు, కొల్లిపర మండల అధ్యక్షులు యర్రు వెంకయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకం హస్తభూషణమే కాదు...మస్తిష్క వికాసం కూడా..

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : పుస్తకం మనోనేస్తమని, సమాజోద్ధరణకు ఊతమిస్తుందని ప్రపంచాన్ని పరిచయం చేస్తూ, నూతన ఆవిష్కరణాగ్నికి ఆజ్యం పోసేది పుస్తకపఠనమేనని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ పుస్తక పఠన దినోత్సవ



కార్యక్రమంలో పుస్తక ప్రియులు మాటాడుతూ అన్నారు. సంస్థ కార్యాలయంలో నిశ్శబ్దశక్తిరూపం పుస్తకం అన్న అంశంపై పాల్గొన్నవారు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త ముప్పాళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ జ్ఞానలోతులను పరిచయం చేస్తూ ప్రపంచ సమస్యలకు సరైన సమాధానం ఇవ్వగలమేధో నిధి పుస్తకమేనన్నారు. విద్యావేత్త రవిబాబు మాట్లాడుతూ పుస్తక పఠనాభిరుచితో మేధో వ్యాయామం జరిగి చురుగ్గా తయారవుతారన్నారు. ప్రపంచ మానవాళిని అక్షరాస్యులుగా విద్యావంతులుగా మార్చగలిగే నిశ్శబ్దశక్తి రూపం పుస్తకమే అని గమనించి పుస్తకపఠనాన్ని మహాయజ్ఞంగా కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్. మూర్తి, సీనియర్ సిటిజన్స్ నాయకులు వెంకటరత్నం, మల్లేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రతి ఒక్కరూ భగవద్గీతను పఠించాలి

గుంటూరు క్రైమ్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రతి ఒక్కరూ



భగవద్గీతను పఠించాలని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని నగరంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. స్థానిక అరండల్‌పేటలోని శ్రీకృష్ణుని దేవాలయం, సంగడిగుంట, మంత్రిబజారులోని శ్రీకృష్ణుని దేవాలయాలు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ప్రభాకర్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ తమ జీవితాలను శాంతి సౌభాగ్యాలతో వర్థిల్లేలా తీర్చిదిద్దుకోవాలన్నారు. బాల్యం నుంచే పిల్లలకు భగవద్గీతలోని బోధనలను నేర్పిస్తే అదివారు విలువలతో కూడిన సంస్కారవంతులైన పౌరులుగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు. భగవద్గీత శ్రీకృష్ణుని శరణగతి జీవితంలో ఎటువంటి పరిస్థితుల్లోనైనా చక్కగా వ్యవహరించగల మనోధైర్యాన్ని అనుగ్రహిస్తాయన్నారు. కార్యక్రమంలో పేర్ల వెంకటేశ్వరరావు, బాలయ్య, తాడివాక సుబ్బారావు, కొండేపు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమం పిల్లలకు అన్నదానం




గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : పవన్ జోవిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాయిది నవ్య జన్మదిన సందర్భంగా కెబిఆర్ ఆశ్రమంలో పిల్లలకు కేక్ కటింగ్, భోజనం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో పవన్ సీదా, కొడవతి బాలరాజు, దిలీప్, కొడాలి హరిబాబు, తాళ్ళం ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు. పవన్ జోవిత ఫౌండేషన్ ద్వారా జన్మదినం రోజు ఇలాంటి మంచి పనులు చేయడం వలన ఆ భగవంతుడు మంచి చేస్తారని నిర్వాహకులు అన్నారు. సమాజ హితం కోరి మంచి పనులు చేసేవారిని ఆ సమాజం ఎప్పుడు గుర్తుంచుకుంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# యార్డుకు 35వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 35,130 బస్తాల మిర్చి గురువారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి. వీటిలో 34,064 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి. ఇంకా 10,561 బస్తాల మిర్చి నిల్వఉంది. కామన్ వెరైటీ 334 రకం రూ.10,800నుంచి 23,500వరకు, ఐదవ నంబర్ రకం రూ.12,500నుంచి 21,000 వరకు, 273 నంబర్ రకం రూ.18,000 నుంచి రూ.21,000 వరకు, 341 నంబర్ రకం రూ.12,000 నుంచి 23,000 వరకు, తేజ రకం రూ.9,500నుంచి రూ.24,500వరకు, బాడిగి రూ.12,000 నుంచి 26,000వరకు, తాలురకం రూ.5,000 నుంచి రూ.14,500 వరకు ధరపలికింది.

# రీజనల్ లేబొరేటరీ సివిల్ సర్జన్ బ్యాక్టీరియాలజిస్ట్‌గా డాక్టర్ శోభారాణి

గుంటూరు విద్య, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : వైద్య ఆరోగ్యశాఖలో ఎంతో ప్రాధాన్యత కలగిన గుంటూరు ఐపిఎం రీజనల్ లేబొరేటరీకి అనుభవజ్ఞురాలైన పూర్వపు పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ జి.శోభారాణిని ఐపిఎం రీజనల్ ల్యాబ్‌కు సివిల్ సర్జన్ బ్యాక్టీరియాలజిస్ట్ గా నియమించడం ఆనందదాయకమని, రీజనల్ లేబొరేటరీకి పూర్వవైభవం వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తంచేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ఐపిఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు



స్వాగతం పలికారు. రీజనల్ లేబొరేటరీ సివిల్ సర్జన్ బ్యాక్టీరియాలజిస్టు, గుంటూరు రీజనల్ డైరెక్టర్ (వైద్య ఆరోగ్యశాఖ)గా ఇన్‌చార్జీగా కూడా జి.శోభారాణిని ప్రభుత్వం నియమించిందని ఈ సందర్భంగా శోభారాణిని కార్యాలయ ఉద్యోగులు, అధికారులు డాక్టర్ సిరాజుద్దీన్‌ఖాన్, డాక్టర్ శారద, సీనియరల్ ఎనలిస్టులు వినుకొండ రాజారావు, జె.విజయకుమారి, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, జూనియర్ ఎనలిస్టులు కె.జయప్రకాష్, జె.జయలక్ష్మీ, ల్యాబ్ టెక్నీషియన్ ఎన్.భాస్కరరావు, శాంపిల్ టేకర్ వి.శివకుమార్, కె.వాణి, కె.కళ్యాణి రాజశేఖర్, రమణ తదితరులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతించారు.

# గుంటూరు వార్త

# జీ-20 సదస్సు నిర్ణయాలపై చైనా గైర్హాజరు ప్రభావం

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ జీ-20 సమావేశాలకు గైర్హాజరు కావడమన్నది ఈ 12ఏండ్లలో తొలిసారి అని జీ-20సదస్సు తీసుకోబోయే చాలా నిర్ణయాలపై చైనా గైర్హాజరు ప్రభావం ఖచ్చితంగా ఉంటుందని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో విశ్లేషకులు చంద్రయ్య మాట్లాడుతూ ప్రపంచ జీడిపిలో 85శాతం, వాణిజ్యంలో 75శాతం జనాభాలో మూడింట రెండువంతులకు ప్రాతినిధ్యం వహిస్తున్న దేశాల కూటమి సదస్సులో ఇప్పటివరకు క్రమం తప్పకుండా పాల్గొన్న జిన్‌పింగ్ కేవలం ఈసదస్సుకు రాకపోవడానికి కారణం అధ్యక్షస్థానంలో భారతదేశం ఉండటమేనన్నారు. చర్చలో విద్యావేత్త సింగరయ్య, ఏపి లాయర్ల ఫోరం కన్వీనర్ ఎ.హరి, వెంకటరత్నం, ప్రసాద్ తదితరులు ప్రసంగించారు.

## జాతీయ 'స్వచ్ఛవాయు సర్వేక్షణ్'లో

# గుంటూరుకు 3వ ర్యాంకు

గుంటూరు నగరపాలక సంస్థ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ అండ క్లైమేట్ చేంజ్ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్.క్యాప్) చేపట్టిన స్వచ్ఛవాయు సర్వేక్షణ్‌లో గుంటూరు నగరానికి జాతీయస్థాయిలో 3వ ర్యాంక్ దక్కింది, దక్షిణ భారతదేశంలో కేవలం గుంటూరు నగరానికే దక్కిన అవార్డును గురువారం కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్, మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్ చౌహాన్ చేతుల మీదుగా రూ.25లక్షల నగదు అవార్డు, జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని నగర మేయర్, కమీషనర్‌లు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ఎన్విరాన్‌మెంట్, ఫారెస్టు మరియు క్లైమేట్ చేంజ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ చేపట్టిన స్వచ్ఛవాయు సర్వేక్షణ్ పోటీల్లో జాతీయస్థాయిలో 131నగరాలు పోటీపడ్డాయని, అందులో 10లక్షల లోపు జనాభా కేటగిరిలో గుంటూరు నగరానికి 3వ ర్యాంక్ దక్కిందన్నారు. దక్షిణభారతదేశంలో ఈ అవార్డు ఒక్క గుంటూరు నగరానికే దక్కడం గర్వకారణమన్నారు. జాతీయ కాలుష్య నియంత్రం మండలి 131 నగరాల్లో స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ అంశాల్లో పరిశీలించి, 2023-24 ఆర్థిక ఏడాదికి ఉత్తమ నగరాలను సిఫార్స్ చేసిందన్నారు. గతంలో కూడా సిటిజన్ పరెస్ప్షన్ సర్వేలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ స్థానాన్ని



అవార్డు అందుకుంటున్న గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి

గుంటూరు నగరపాలక సంస్థ సాధించిందన్నారు. త్వరలో పారిశుద్ధ్య నిర్వహణపై స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సంయుక్తంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తామని తెలిపారు. 10లక్షల్లోపు జనాభా కేటగిరిలో తొలి మూడు స్థానాల్లో నిలిచిన అమరావతి (మహారాష్ట్ర)కి రూ.75లక్షలు, మోరా దాబాద్ (ఉత్తరప్రదేశ్)కు రూ.50లక్షలు, గుంటూరు నగరానికి రూ.25లక్షలు నగదు బహు మతులు అందాయని తెలిపారు. నగరానికి జాతీయస్థాయిలో ర్యాంక్ రావడంలో నగర ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారుల కృషి ఉందని, ఈ అవార్డు జాతీయస్థాయిలో గుంటూరు ఖ్యాతి చాటడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి నగరపాలక సంస్థ తరుపున ప్రత్యేకాభినందనలు తెలుపుతున్నామన్నారు.





వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల సందర్భంగా రుక్మిణి శ్రీకృష్ణుల కళ్యాణాన్నిఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఎపి భాజపా అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, భాజపా జాతీయ కార్యదర్శి సత్యకుమార్ తదితరులుపాల్గొన్నారు. పూర్తి వివరాలు మెయిన్‌లో



## గ్రామాల్లో వైద్య శిబిరాలు: మంత్రి రజనీ

గ్రామ గ్రామానికి వైద్యశిబిరాలు ఈనెల 30వతేదీనుంచి ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. 7లో

# రేపల్లె రూపురేఖలను మారుస్తున్నాం

## రాజ్యసభ సభ్యుడు మోపిదేవి

రేపల్లె, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : పట్టణాభివృద్ధిలో భాగంగా పట్టణ రూపురేఖలను మార్చి ప్రజల సౌకర్యార్థం అన్ని వసతులను కల్పిస్తున్నామని రాజ్యసభ సభ్యులు, వైసిపి బాపట్ల జిల్లా నియోజకవర్గ అధ్యక్షులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. గురువారం పట్టణంలో రూ.2.5 కోట్లతో నిర్మించిన పాఠశాల అదనపు గదులు, సిసి రహదారులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధి కోసం ప్రారంభించిన నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలు అభివృద్ధి చెందాయనటంలో అతిశయోక్తి లేదన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించటం జరుగుతుందన్నారు. పట్టణంలో నూతనంగా ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్, యస్టీఆర్ మున్సిపల్ హైస్కూల్, పటేల్ ఎలిమెంట్రీ స్కూల్ 1కోటి 20లక్షలతో అదనపు తరగతులను నిర్మించి



ప్రారంభించటం జరిగిందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం పట్టణంలో 95శాతం పూర్తయిందన్నారు. పట్టణంలో వున్న సచివాలయాలకు రూ.20లక్షల వంతున నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. ఆ నిధులు, 14వ ఆర్థిక సంఘం నిధులు, పురసాలక సంఘం నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. పట్టణంలో 1కోటి 30లక్షల రూపాయలతో రహదారుల నిర్మాణం, డ్రైనేజి నిర్మాణ పనులు పూర్తయ్యాయని వాటిని ప్రారంభిస్తున్నామన్నారు. మరో నెలరోజుల్లో పాఠశాల అదనపు గదులు, రహదారుల నిర్మాణ పనులు సుమారు రూ.4కోట్లతో పూర్తి కావచ్చాయని ఈ నెలాఖరులో వాటిని ప్రారంభించటం జరుగుతుందన్నారు. విద్యావ్యాప్తి కోసం మండలానికి రెండు జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయటం జరిగిందని స్థానిక ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్, బాలికల కోసం జూనియర్ కళాశాల భవనం నిర్మిస్తున్నామన్నారు. వాటిని త్వరలో ప్రారంభించటం జరుగుతుందన్నారు. రూ.20లక్షలతో అరవపల్లి రహదారి నుండి పెద్ద పోస్టాఫీసు వరకు డ్రైనేజి నిర్మాణ పనులు పూర్తయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో బుడా చైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టామంగా, వైస్ చైర్మన్లు జి.ప్రశాంత్‌కుమార్, టికెవి గుప్తా, వన్యకుల క్షత్రీయ రాష్ట్ర డైరెక్టర్ చెన్ను లక్ష్మణ్‌రావు, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 11న వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు7, ప్రభాతవార్త: ఏఎన్‌యు 46, 47వ వ్యవస్థాపక దినోత్సవాల వేడుకలు ఈనెల 11న నిర్వహిస్తున్నట్లు వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ వెల్లడించారు. ఈ వ్యవస్థాపక దినోత్సవంలో 11మంది చొప్పునవిశిష్ట వ్యక్తులను ఎంపిక చేసి ఏఎన్‌యు ప్రతిభా పురస్కారాలు అందించనున్నామన్నారు. ఈమేరకు గురువారం ఆయా కమిటీ సభ్యులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఆగస్ట్ 29న నిర్వహించిన వర్సిటీ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించామని అందుకు అందరు ఎంతో కృషిచేశారన్నారు. ఆవిధంగానే వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను విజయవంతంగా చేయాలన్నారు. ప్రతీ ఒక్కరు తమవంతు బాధ్యతగా ఈ వేడుకలను దిగ్విజయం చేయాలని సూచించారు. ఈ సమీక్షలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, నూటా అధ్యక్షులు డాక్టర్ బి.నాగరాజు, సిడిసి డీన్ ఆచార్య కె.మధుబాబు, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో వైకాపాకు ఒక్క సీటు కూడ కష్టమే

## -తెదేపా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



ప్రస్తుతం రాష్ట్రంలోవైకాపా ప్రభుత్వం ఉంది పాలించటానికా? లేక ముప్పొద్దులా అందరిపై దాడులు చేయటానికా? అని తెదేపా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ధ్వజమెత్తారు. గురువారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆమెమీడియాతోమాట్లాడారు.. జగన్‌రెడ్డి పాలనలో పౌరహక్కుల సంగతి దేవుడెరుగు, మానవహక్కులు కూడ కాలరాస్తున్నారన్నారు. న్యాయవ్యవస్థ, ఎన్నికల కమిషన్‌పై దాడి చేశారన్నారు. పూర్తి వివరాలు మెయిన్‌లో

# కోలాహలంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలోని శ్రీపద్మావతి కళావేదికగా సంస్కార భారతీ అధ్యక్షులు ఇండ్ల శ్రీధర్‌బాబు బృందం ఆధ్వర్యంలో గురువారం రోహిణి నక్షత్రం శ్రీకృష్ణ జన్మాష్టమి ని విద్యార్థిని విద్యార్థులచే కోలాహలంగా నిర్వహించారు. తొలుత జరిగిన సభా కార్యక్రమానికి ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య ముఖ్యఅతిధిగా పాల్గొని విద్యార్థులు క్రమ శిక్షణతో, సన్మార్గంలో నడవడానికి భావి భారత పౌరులుగా నిలవాలంటే తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను, భగవంతుని గౌరవించాలన్నారు. అనంతరం భగవద్గీత శ్లోకాలు, చిత్రలేఖనం, కోలాటం బృందనృత్యాలు భాగవతం క్విజ్, కృష్ణశతక రాత పరీక్ష పోటీలు నిర్వహించారు. ఉట్టికొట్టుట, శ్రీకృష్ణ వేషధారణ పోటీలతో ఉదయ కార్యక్రమాలు ముగిశాయి. సాయంత్రం సంస్థ అధ్యక్షులు ఇండ్ల శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన సభా కార్యక్రమంలో అనేకమంది ప్రముఖులు పాల్గొని శ్రీకృష్ణాష్టమి పోటీల్లో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసి చక్కతి సందేశాన్ని అందించారు.





## లోకేష్‌కు పునీత మిఖాయేలు దేవాలయ ప్రతిష్ఠాపన ఆహ్వానం



మంగళగిరి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : మండల పరిధిలోని పెదవడ్లపూడి గ్రామంలో పునీత మిఖాయేలు దేవాలయ ప్రతిష్టోత్సవ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసి ఈ ప్రతిష్టోత్సవ కార్యక్రమానికి తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్ చంద్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉమ్మడి గోదావరి జిల్లా నరసాపురం నియోజకవర్గంలో జరుగుతున్న నారా లోకేష్ యువగళం పాదయాత్రలో తెలుగుయువత అర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్‌చంద్, పలువురు పెదవడ్లపూడికి చెందిన తెదేపా నేతలు పాల్గొన్నారు. మంగళగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొడవలి ఆనంద్, దేవాలయ కమిటీ సభ్యులు కాకర్లమూడి సారంగపాణి, కొండూరు నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా.. పోటీలకు అధికారుల కసరత్తు

పొన్నూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో క్రీడల్లో రాణిస్తున్న వారి శక్తిసామర్థ్యాలను వెలికితీసేందుకు అక్టోబరు-2వ తేదీ నుంచి ఆడుదాం ఆంధ్రా పోటీలను నిర్వహిస్తుంది. ఈ పోటీలు ముందుగా గ్రామ, వార్డు సచివాలయ స్థాయి, అనంతరం మండలస్థాయి, ఆ తర్వాత నియోజకవర్గం స్థాయిలో నిర్వహిస్తారు. ఇక్కడ ప్రతిభ కనపరచినవారిని జిల్లా, రాష్ట్రస్థాయిలో ఆడిస్తారు. ముఖ్యంగా ఐదు క్రీడలకు అవకాశం కల్పించింది. వాటిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీలు నిర్వహిస్తారు. 15సంవత్సరాలు నిండిన క్రీడాకారులు వారి సచివాలయ పరిధిలో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. సచివాలయ పరిధిలో ఆటస్థలాలను గుర్తించే పనిలో మండల విద్యాశాఖాధికారులు రుద్రపాటి శోభాచంద్, శ్రీనివాసరెడ్డి ఉన్నారు.



క్రికెట్ పోటీలను నిర్వహించేందుకు చింతలపూడిలోని ఇంజనీరింగ్ కళాశాల ఆటస్థలాన్ని పరిశీలించారు. పచ్చలతాడిపర్రు స్కూల్‌లో మామిళ్ళపల్లి, వెల్లలూరు, పచ్చలతాడిపర్రు సచివాలయాలు, గోళ్ళమూడిపాడు నాట్కో స్కూల్ ఆటస్థలంలో మునిపల్లె, బ్రాహ్మణకోడూరు సచివాలయాలు, దొప్పలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆటస్థలంలో దొప్పలపూడి, దండమూడి, ఆరెమండ సచివాలయాల పరిధిలోని క్రీడాకారులు ఆడవలసి ఉంటుంది. ఇకపోతే మాచవరం, నండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆటస్థలాల్లో కూడా పలు సచివాలయాల పరిధిలోని వారిని ఆడించనున్నట్లు అధికారులు చెప్పారు. షటిల్ బ్యాడ్మింటన్ పట్టణ, మండల పరిధిలోని వారికి నిడుబ్రోలు ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. వివిధ ఆటస్థలాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు దాతల సహకారం కోరుతున్నట్లు అధికారులు చెప్పారు. దాతలు కూడా ముందుకు వచ్చి ప్రభుత్వం చేపట్టనున్న భాగస్వాములు కావాలని మండల విద్యాశాఖాధికారి=2శ్రీనివాసరెడ్డి కోరారు. డాన్‌బస్కో, చింతలపూడి ఇంజనీరింగ్ కళాశాలల్లోని ఆటస్థలాలను గురువారం అధికారులు పరిశీలించారు.

## ఆనందోత్సాహాల మధ్య కృష్ణాష్టమి వేడుకలు



పొన్నూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త: ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే వేడుకలలో కృష్ణాష్టమి పర్వదినం ఒకటని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. నిడుబ్రోలు రైలుపేట యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కృష్ణాష్టమి వేడుకల్లో ఆయన పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణాలయంలో స్వామివారికి స్వయంగా హారతిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. వివిధ రకాల ఆటల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఉట్టి కొట్టి వార్డు ప్రజల్లో నూతనోత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో కొల్లేరు శ్రీనివాసరావు, దేవరకొండ గోపి, మోపర్తి ప్రమీల, ములుకులుదుటి రఘురాం విద్యాసాగర్, బొద్దులూరి రంగారావు, కందుల వెంకట సుబ్బారావు, రమేష్, అంబటి వెంకటేశ్వరరావు, వట్టిప్రోలు రంగారావు, డాక్టర్ మారం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరిసాగులో జింకు లోప నివారణ చర్యలు తప్పని సరి



తెనాలి, సెప్టెంబర్ 7, ప్రభాత వార్త : ఖరీఫ్ వరి సాగులో వెదపద్దతి ఆలస్యమైనందున ఈ సారి పంట కూడా ఆలస్యంగా వచ్చే అవకాశం ఉందని, అదే విధంగా వరిపైరులో జింకు లోపాన్ని గుర్తించామని లోప నివారణ చర్యలు తప్పని సరి అని మండల వ్యవసాయాధికారి జి.ప్రేమ్‌సాగర్ అన్నారు. గురువారం మండలంలోని సంగంజాగర్లమూడి, అంగలకుదురు, గుడివాడ గ్రామ శివారులోని వరి పొలాలను మండల వ్యవసాయాధికారి ప్రేమ్‌సాగర్ పరిశీలించారు. ఖరీఫ్ సీజన్‌లో నాలా మరమ్మత్తుల ఆలశ్యం అవ్వడం వల్ల వెద పద్ధతి ద్వారా వరిసాగు ఆలస్యమైందని, పంట కూడా ఆలస్యంగానే వస్తుందన్నారు. వరి పంటలో జింకు దాతు లోపాన్ని అక్కడక్కడా గుర్తించామన్నారు. దీని నివారణకు లీటరు నీటికి 2గ్రాములు జింకు సల్ఫేట్ చొప్పన కలిపి ఐదు రోజుల వ్యవధిలో 2నుంచి 3సార్లు పిచికారి చేసుకోవాలన్నారు. ఎఇ జి.మోహన్, విఎఎ అనీషా, పలువురు రైతులు ఉన్నారు.

## కృష్ణం వందే జగద్గుమ్...ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

తెనాలి, సెప్టెంబర్ 7, ప్రభాత వార్త : శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను తెనాలి నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లోని పట్టణంలోని వివిధ కూడళ్ళలో కృష్ణ మందిరాల వల్ల భక్తజన సందోహం ఘనంగా కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. గురువారం పట్టణంలోని అన్ని ప్రధాన కృష్ణ మందిరాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కృష్ణ మందిరాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రీకృష్ణ నామస్మరణతో ఆధ్యాత్మిక ఆనందం వెల్లివిరిసింది. ముఖ్యంగి చినరావూరు శ్రీకృష్ణ మందిరం పరిసరాలను విద్యుత్ తోరణాలతో అలకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుని ప్రతిమ, పుష్పతోరణాలు, జలపాతం వంటి ప్రత్యేక అలంకారాలతో చూపురులను ఆకట్టుకున్నాయి. అదే విధంగా వివిధ కూడళ్ళలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ఆయా నిర్వాహక కమిటీల ఆహ్వానం మేరకు ఆలయాల వద్దకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మారీసుపేటలో త్రైత సిద్దాంత ప్రబోద సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ భగవానుడి శోభాయాత్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రైల్వే స్టేషన్ రోడ్డులో గల శ్రీకృష్ణ మందిరం వద్ద శ్రీకృష్ణ భక్త సేవా సమితి ఆధ్వర్యంలో వెన్న, అటుకులు నైవేద్యం పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. వేలాది మంది భక్తులకు అన్న సంతర్పణ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శివకుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే విధంగా బుర్రిపాలెం రోడ్డులో నెలకొని ఉన్న శ్రీకృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే శివకుమార్ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విశేషంగా ఆయా కృష్ణ మందిరాల వద్ద భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అదే విధంగా సాయంత్రం ఉట్టి కొట్టే వేడుక ఉల్లాసంగా కొనసాగింది. ఈ కార్యక్రమాల్లో వైసిపి నాయకులు తాడిబోయిన రమేష్, మద్దాలి శేషాచలం, పేరం సంజీవరెడ్డి, మేడిబోయిన గంగాయాదవ్, బూరెల దుర్గాప్రసాద్, ఆయా ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## మృతుని కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయం



రేపల్లె, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : మండలంలోని పేటేరు గ్రామంలో పల్లికబజారులో పల్లిక రాజేష్‌కు వైయస్ఆర్ భీమా క్లైమ్ అవ్వటంతో మృతుని తండ్రి పల్లిక నారాయణకు వైయస్ఆర్‌సిపి ఇన్‌చార్జి రవికిరణ్, మండలపరిషత్ ఉపాధ్యక్షురాలు రావునెప్రులక్ష్మీ ప్రభాకర్ రూ.10వేల ఆర్థిక సహాయాన్ని మట్టిఖర్చుల నిమిత్తం అందించటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ఆర్ భీమాలో వచ్చే నగదు త్వరలో అందిస్తామని వారు తెలియచేశారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## నేడు షాపుల అద్దె వేలం పాటలు

పొన్నూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త: పట్టణంలో వేంచేసియున్న శ్రీ సహస్రలింగేవ్వరస్వామి వారి దేవస్థాన ప్రాంగణంలో గల రెండు షాపులు ఆంజనేయస్వామి గాలిగోపురం పక్కన గల షెడ్డు, షాపు యొక్క లోపలి గోడ తొలగించి షెడ్‌కు మూడువైపుల గోడను నిర్మించుకొనుటకు ఈ నెల 8వ తేదీన ఉదయం 10గంటలకు బహిరంగ వేలము నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో కళ్యాణోత్సవం

పొన్నూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త: పట్టణంలో వేంచేసియున్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలో కొలువై వున్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ స్వర్ణ వేంకటేశ్వరస్వామివారి కళ్యాణోత్సవం గురువారం రాత్రి అత్యంత భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా జరిగింది. అర్చకస్వామి రాజాకృష్ణమాచార్యులు నేతృత్వంలో స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణవేదికపైకి వేంచేపుచేసి పరిణయ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించారు. గోవిందా... గోవిందా... శ్రీనివాస... గోవిందా... శ్రీ వెంకటరమణ గోవిందా..అనే భక్తుల నినాదాల తో ప్రాంగణం మార్మోగిపోయింది. భక్తులకు తీర్థప్రసాదాల వినియోగం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని పలువురు ప్రముఖులు కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామివారికి భక్తిప్రపత్తులు చాటుకొన్నారు.



## శ్రీ వేద విద్యాసంస్థలో ఘనంగా జన్మాష్టమి వేడుకలు

పొన్నూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ వేద విద్యా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా, కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణలు, గోపికమ్మల కోలాటాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యా సంస్థ ప్రాంగణంలో ఉట్టికొట్టే ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఈ ఉత్సవంలో



ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీకృష్ణుని పుట్టుక గురించి, శ్రీకృష్ణుని నుంచి మనం నేర్చుకోవాల్సిన నీతి, పెద్దల యందు ప్రవర్తించాల్సి తీరు, తోటివారితో ఏవిధంగా మెలగాలో తదితర అంశాలను వివరించారు. విద్యార్థుల్లో పండుగల విశేషాలు, న్యాయం, ధర్మం, నీతి తదితర మంచి విషయాలను తెలియజేప్పేందుకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ అంబటి ఏడుకొండలు పర్యవేక్షించారు.

## సైడు కాలువలు నిర్మించాలని వినతి



పొన్నూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త: పట్టణంలోని 27వ వార్డులో మురుగు పారుదలకు కాలువలు లేక రోడ్లపై నీరు నిలవడంతోపాటు గృహాల మధ్య మురుగునీరు నిలువ ఉండి దోమలు ఉధృతంగా వ్యాప్తి చెందుతున్నాయని, సైడు కాలువల నిర్మాణం చేపట్టాలని కోరుతూ వార్డు ప్రజలు, మైనార్టీ నాయకులు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యకు వినతిపత్రం అందజేశారు. మురుగునీరు నిలిచి ఉండడంతో అనారోగ్యానికి గురువుతున్నారని చెప్పారు. గతంలో కూడా అనేకమంది విష జ్వరాల బారిన పడ్డట్లు ఎమ్మెల్యేకి వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే కాలువ నిర్మాణానికి నిధుల లభ్యతను బట్టి పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసినవారిలో మైనార్టీ నాయకులు షేక్ మొహమ్మద్, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మాము, షేక్ వలిబాషా, ఖాసిం, మస్తాన్, ఫయాజ్, వార్డు ప్రజలున్నారు.

## భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు



పొన్నూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త: మండల పరిధిలోని మాచవరం గ్రామంలో గురువారం జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారికి స్వయంగా హారితిచ్చి భక్తిప్రపత్తులు చాటుకొన్నారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్మ ప్రపంచమంతా సుభిక్షింగా ఉండుటట్లు, సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు పుష్కలంగా పండే విధంగాను, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండే విధంగా కాపాడాలని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రూ.1.29 లక్షల ఆదాయం

పొన్నూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త: మండల పరిధిలోని కట్టెంపూడి అడ్డరోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ నాగేంద్రస్వామివారి దేవస్థానం(పుట్ట)లో భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకలను గురువారం



లెక్కించారు. దేవస్థానంలోని రెండు హుండీలను తెరచి కానుకలను లెక్కించగా నాలుగు నెలల కాలానికి రూ.1,29,120 ఆదాయం సమకూరినట్లు దేవాలయం మేనేజర్ మామిడాల శ్రీనివాసరావు తెలి పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ధర్మ కర్తల మండలి చైర్మన్ వడాలశెట్టి శివనాగేంద్రమ్మ మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలన్నారు. భక్తులు స్వామివారికి సమర్పించే కానుకలను హుండీలో మాత్రమే వేయాలని కోరారు. దేవాలయ నిర్వహణకు దాతలు ముందుకు రావాలని కోరారు. దేవాలయంలో చేపట్టాల్సి అభివృద్ధి పనులకు దాతల సహాయాన్ని కోరుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయశాఖ బాపట్ల డివిజన్ ఇన్‌స్పెక్టర్ వి.శ్యామల పర్యవేక్షించారు. సభ్యులు వడాలశెట్టి నాగేశ్వరరావు, అర్చకస్వాములు, సిబ్బంది. భక్తులు పాల్గొన్నారు.

## జావలిన్‌త్రో,షాట్‌పుట్ పోటీలకు సిద్ధార్థ ఎంపిక



బాపట్లరూరల్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : ఎంతో మంది జాతీయ స్థాయి క్రీడాకారులను అందించిన గ్రామం కొండుబోట్ల వారిపాలెం అని ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిదిలోని కొండుబోట్ల వారిపాలెం గ్రామినికి చెందిన జంగం సిద్దార రాష్ట్ర స్థాయి జావలిన్‌త్రో, షాట్‌పుట్ పోటీలకు ఎంపికైన సందర్భంగా గురువారం ఉమ్మారెడ్డి సిద్దార్ధను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 31వ తేదిన గుంటూరు లోని బ్రహ్మానంద స్టేడియం లో జరిగిన అద్లెటిక్ మీట్‌లో జిల్లా నలుమూలల నుంచి అనేక మంది క్రీడా కారులు పాల్గొన్నారన్నారు. దానిలో బాపట్ల జిల్లా కొండుబోట్ల వారిపాలెం గ్రామానికి చెందిన సిద్దార్ధ అండర్ 20 విభాగంలో జావలిన్‌త్రో, షాట్‌పుట్ రెండు విభాగాల్లో మొదటి స్థానంలో నిలవడం గొప్ప విషయమన్నారు. ఈ నెల 21వ తేదిన ఏలూరు లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపకైయ్యాడన్నారు. ఎంతో మంది జాతీయస్థాయి క్రీడాకారులను అందించిన గ్రామం కెబిపాలెం అని సిద్దార్థకూడా జాతీయస్థాయిలో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. మాజి సర్పంచ్ జంగం రాజు, ఎన్‌సిహెచ్ రామారావు, పల్లప్రోలు శంకర్, మామిడాల అధిశేషు, పెద్ది హారిబాబు, పి.శ్రీనివాసరావు, ఉమ్మారెడ్డి రామాంజనేయులు, గ్రామస్దులు, సిద్దార్ధ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 'అన్నం' ఆధ్వర్యంలో అన్నసంతర్పణ



బాపట్ల సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : పట్టణంలోని దర్శిపెద్దమస్తాన్ నగర్‌లో వెంచేసి యున్న శ్రీ రుక్మిణి సత్యబామ సమేత వేణుగోపాల స్వామి దేవాలయంలో గురు వారం కృష్ణాష్టమిని పురస్కరించుకు అన్నం సతీష్ అద్వర్యంలో భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత దేవాలయంలో అన్నం సతీష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 2వేల మంది కి పైగా భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తొట మల్లేశ్వరీ, పారే దనుంజయ, దేవస్థానం కమిటి సభ్యులు వడ్లమూడి నాగరాజు, తొట నారాయణ, కృష్ణ సర్వజన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీతోనే దేశాభివృద్ధి

బాపట్లరూరల్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : కాం గ్రెస్‌పార్టీతోనే దేశాభివృద్ధి జరుగుతుందని మాజి కేంద్రమంత్రి జెడి శీలం అన్నారు. కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన జూడో యాత్ర నేటితో సంవత్సరం పూర్తయిన సందర్భంగా గురువారం బాపట్లలో కాంగ్రెస్‌పార్టీ అధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జెడి శీలం మాట్లాడుతూ బిజేపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దేశ అభివృద్ధి కుంటుపడిందన్నారు. అనేక ప్రభుత్వ రంగ సంస్దలన్నింటిని బిజేపి ప్రవేటీకరణ చేయడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య, నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్ ధరలు అమాంతరంగా పెరిగి పేద ప్రజలకు పెనుబారంగా మారిందన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసిల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పదకాలు అమలు చేసిందన్నారు. కాని బిజేపి మాత్రం కుల రాజకీయాలే ప్రధాన అజెండాగా చేసుకుని పాలన సాగిస్తుందన్నారు. ప్రస్తుతం దేశ ప్రజలు బిజేపిని నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఇప్పటివరకు ఎన్నికలు జరిగిన రాష్ట్రాలో బిజేపి పరాజయం పొందిందన్నారు. అనంతరం ర్యాలీ జిబిసి రోడ్డులోని రాజీవ్‌గాంధీ విగ్రహం నుంచి జమ్ములపాలెం రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు, పట్టణాధ్యక్షులు దేవరాజ్, నాయకులు సాగర్, ఎస్వీఆర్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి గ్రామంలో ఆరోగ్యశ్రీ వైద్యశిబిరం

కర్లపాలెం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : మండలంలోని ప్రతి గ్రామంలో ఈ నెల 30వ తేది నుంచి ఆరోగ్య శ్రీ వైద్యశిభిరం ఏర్పాటుచేస్తున్నట్లు వైద్యశాఖ కార్యదర్శి వీడియో కాన్పరేన్స్ ద్వారా మండల అధికారులకు గురువారం తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలస్థాయి అధికారులకు వీక్షణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యశాఖ కార్యదర్శి మాట్లాడుతూ ఈ నెల 30వ తేది నుంచి ప్రతి గ్రామంలో ఆరోగ్య శిభిరం ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా దీర్ఘకాళిక వ్యాదులు, ఇతర వ్యాదులకు గురైన వారిని గుర్తించి వెంటనే వారికి వైద్య చికిత్స చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం పై ప్రతి గ్రామంలోని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బ ందితో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి వైద్య శిభిరంలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ కేశవనారాయణ, ఈవోపిఆర్‌డి ఏలిషాబాబు, ఆరోగ్య సిబ్బ ంది, తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణాష్టమి వేడుకల్లో నాదెండ్ల మనోహర్



తెనాలి, సెప్టెంబర్ 7, ప్రభాత వార్త : కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా జనసేన పార్టీ పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ గురువారం సాయంత్రం రైల్వే స్టేషన్ సమీపంలోని కృష్ణ మందిరం వద్ద ఉట్టికొట్టే కార్యక్రమ వేడుకల్లో పాల్గొన్నారు. మేడిబోయిన గంగాయాదవ్ ఆధ్వర్యంలో మనోహర్‌కు ఘన స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ ప్రాంతంలోని భక్తులకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.

## కుచ్చెళ్ళపాడులో శివాలయం బ్రహ్మకలపాలం ఏర్పాటు



వేమూరు, సెప్టెంబర్ 7, ప్రభాత వార్త : మండలంలోని కుచ్చెళ్ళపాడు గ్రామంలో శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయ పున:నిర్మాణం గ్రామస్తులచే శరవేగంగా రాతితో నిర్మాణం జరుగుతుంది. రాతి కట్టడం పూర్తయిన పిదప ఆలయానికి బ్రహ్మకపాలం ఏర్పాటు గురువారం ఉదయం 11గంటల20నిమిషములకు ఆలయ అర్చకులు భక్తుల సమక్షంలో వైభవంగా మంత్రోచ్చారణతో బ్రహ్మకపాలం ఏర్పాటు చేశారు. ఎంతో పురాతనమైన ఆలయం శిధిలావస్థకు చేరడంతో గ్రామస్తులు, సిద్ధి వినాయక విలేజ్ డెవలప్మెంట్ ట్రస్టు సౌజన్యంతో పుననిర్మాణానికి నడుం బిగించారు. అందులో భాగంగా రాతి కట్టడం పూర్తి చేసి బ్రహ్మ కపాలం నిర్మించారు. అనంతరం ఆలయ శిఖరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ అర్చకులు నాగలింగం రామకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాజుల వెంకట సుబ్బయ్య, ఆలయ కమిటీ కార్యదర్శి తాడికొండ సుధీర్‌బాబు, ట్రెజరర్ సోమరౌతు రామకోటేశ్వరరావు, కమిటీ సభ్యులు విష్ణుమొలకల ఆంజనేయులు, తాడికొండ రవికిరణ్, తులసి భగవాన్, గోపాలరావు, గోపాలకృష్ణ, తులం రమేష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



వేమూరు, సెప్టెంబర్ 7, ప్రభాత వార్త : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి ప్రభాకర్‌రెడ్డి సూచించారు. గురువారం వేమూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడి పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. అదే విధంగా గ్రామంలో బ్లీచింగ్ చల్లి పరిసరాల పరిశుభ్రతపై వివరించారు. జ్వరాల బారీన పడిన వారి రక్తనమూనా సేకరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి జ్వరాలు వస్తే దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాల్లో చికిత్స పొందాలని సూచించారు. వారితో పాటు సబ్ డివిజనల్ మలేరియా అధికారి పున్నారెడ్డి, గ్రామ కార్యదర్శులు భూపతిరెడ్డి, నాగేశ్వరరావు, పంచాయితీ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## గణేష్ విగ్రహాలు రెడీ



కారంపూడి, సెప్టెంబరు 7 ప్రభాతవార్తః వాడవాడలా వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకోవడానికి వినాయకుని బొమ్మలు ముస్తాబవుతున్నాయి. పండుగలలో తొలిసారిగా వచ్చే పండుగ వినాయక చవితి. పూజా కార్యక్రమాల్లో కూడా తొలిగా విఘ్నేశ్వరుడికే పూజలు చేసి తరువాతనే మిగిలిన దేవుళ్లకు పూజలు నిర్వహిస్తారు. అంతటి విశిష్టత కలిగిన వినాయక చవితికి గ్రామ గ్రామాల్లో పూజలు అందుకోవడానికి వినాయకుని బొమ్మలను తయారు చేస్తున్నారు. ఈనెల 19వ తేదీన వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రమైన కారంపూడి బొమ్మల తయారీ జరుగుతోంది. పర్యావరణం పరిరక్షణలో భాగంగా మట్టి బొమ్మలతో బొమ్మలు తయారు చేయాలని ఆదేశాలుండడంతో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన కొందరు కారంపూడిలో నివాసముంటూ సంవత్సరం తరబడి బొమ్మలు తయారు చేసి అమ్మకాలు చేస్తున్నారు. బొమ్మల తయారీ జీవనోపాధిగా ఎంచుకొని బతుకు జీవనం సాగిస్తున్నారు. వినాయక చవితి కొద్ది రోజులు మాత్రమే ఉండడంతో వినాయకుని బొమ్మలను రంగురంగులతో సర్వాంగ సుందరంగా తయారు చేసి అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. ప్రతి యేటా పంటలు సమృద్ధిగా పండి ఆనందోత్సహాలతో పండుగ జరుపుకునే వారు. ఈ యేడాది ఇప్పటికీ పండుగ సాగు సానుకూలంగా లేకపోవడం, వినాయకుని నిమజ్జనం సాగర్ కుడి కాలువలో చేసే వారు. సాగర్ కుడి కాలువకు నీరు విడుదల చేయలేదు. వినాయకుని పండుగ ఆర్భాటంగా జరుపుకోవాలనే ఆలోచనలో ప్రజలు ఉన్నట్లు తెలుస్తోంది.

## దేవాలయం, కల్యాణ మండపం ఏర్పాటు శుభపరిణామం: పీఆర్కే

మాచర్ల, సెప్టెంబరు 7 ప్రభాతవార్తః మాచర్ల పట్టణంలో శ్రీజగద్గురు ఆదిశంకరాచార్య ప్రయుక్త శివ పంచాయతన మందిర ఆధ్యాత్మిక క్షేత్రం, శ్రీమీనాక్షి సుందరేశ్వరస్వామి కల్యాణ మండపం నిర్మాణం



జరపడం శుభపరిణామమని ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శ్రీగాయత్రి బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యాన జరుపుతున్న నిర్మాణంలో భాగంగా గురువారం ద్వారాబంధం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజాధికాలకు ఎమ్మెల్యే పీఆర్కే తన సోదరుడు వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల యూత్ జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పిన్నెల్లి సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మాజీ చైర్మన్ తురకా కిషోర్, బోయ రఘురామిరెడ్డి, శ్రీనివాసశర్మ, దండంరాజు హనుమంతురావు, సాగి నాగరాజు, సింగం వెంకట సుబ్బారావు, సాగి వెంకటేశ్వర్లు, బత్తినపాటి శ్రీనివాసశర్మ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అడ్డుకోవాలి

మాచర్ల, సెప్టెంబరు 7 ప్రభాతవార్తః అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తతతో ఉండి బాల్య వివాహాలను అడ్డుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు పద్మావతి అన్నారు.



పట్టణంలోని మానుకొండ కల్యాణ మండపంలో గురువారం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహాల నిర్మూళనను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. బాల్య వివాహాల వలన కలిగే దుష్పరిణామాలను ప్రజలు వివరించాలన్నారు. బాల్య వివాహాలు నిర్వహిస్తే తీసుకునే కఠిన చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. అలాగే బాలికల్లో బాల్య వివాహాల వలన కలిగే నష్టాలు వివరించి చైతన్యం కలుగజేయాలన్నారు. బాలికలను విద్యకు దగ్గర చేయాలన్నారు. విద్య ద్వారానే మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు వీలుంటుందన్నారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులపై చర్యలకు జిల్లా కలెక్టర్‌కు సిఫార్సు చేస్తామన్నారు. సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే పీఆర్కే ఈ సందర్భంగా పద్మావతిని దుశ్శాలువలతో సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాచర్లలో నియంత పోకడ : జనసేన

మాచర్ల, సెప్టెంబరు 7 ప్రభాతవార్తః మాచర్ల నియోజకవర్గంలో ఎక్కడా ప్రజాస్వామ్యం అగుపించడం లేదని, నియంత పోకడ మాత్రమే కనిపిస్తోందని జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు అన్నారు.



గురువారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారన్నారు. ఈనెల 2వ తేదీన తమ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకల్లో డీజేకు అనుమతి ఇవ్వడానికి నిరాకరించారన్నారు. మీరు మాత్రం డీజేలు పెట్టుకోవచ్చా అని ప్రశ్నించారు. గత ఎన్నికల సమయంలో వెల్దుర్తి మండలంలోని వరికపూడిశెల పూర్తి చేసి నీటిని అందించి ఓట్లు అడుగుతామని చెప్పిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రానున్న ఎన్నికల్లో ప్రజలను ఓట్లు ఎలా అడుగుతారని ఎద్దేవా చేశారు. మాట తప్పని, మడప తిప్పని నేతయితే రానున్న ఎన్నికల్లో రామకృష్ణారెడ్డి పోటీ చేయకూడదన్నారు. పోటీ చేసినప్పటికీ ఓటమి తప్పదని అన్నారు. నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలంలో మూడు గృహాలపై జనసేన సింబల్ ఉందని, ఆయా గృహాల్లో వారికి పింఛన్ నిలుపుదల చేశారని ఆరోపించారు. ఆయన వెంట జనసేన జిల్లా కార్యదర్శి పులి హరి, మండల అధ్యక్షుడు గుండెబోయిన సాంబశివరావు, తోటకూర శ్రీనివాసరావు, గంధం మల్లయ్య, కృష్ణబాబు ఉన్నారు.

## ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో దరఖాస్తులకు అహ్వానం



మాచర్ల, సెప్టెంబరు 7 ప్రభాతవార్తః ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో 4వ విడత అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆర్ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ఎస్‌వి ప్రసాద్‌బాబు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆసక్తిగల అభ్యర్థులు సంబంధిత ధృవపత్రాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 19వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. మాచర్ల ప్రభుత్వ ఐటీఐలో డీజీల్ మెకానిక్, వెల్డర్ సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈనెల 22, 23 తేదీల్లో కౌన్సిలింగ్ ఉంటుందన్నారు.

## పిడుగురాళ్ల డిపోను సందర్శించిన అధికారులు



పిడుగురాళ్ల, సెప్టెంబరు 7 ప్రభాతవార్తః పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను గురువారం జోన్-3 నెల్లూరి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కొచ్చర్ల ఆదాంసాహెబ్, డిప్యూటి డీఎంఈ నర్రా శ్రీనివాసరావు, డిప్యూటి డీటీఎం (కమర్షియల్) షేక్ ఇబ్రహీం రవాణా అధికారి గురువారం పిడుగురాళ్ల ఆర్టీసీ డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా డిపో అభివృద్ధిపై అధికారులకు పలు సూచనలు చేశారు. గత నెలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కండక్టర్లు కె ఆదినారాయణ, వి రాంబాబు, డ్రైవర్ ఎంవి నాయక్, బొప్పి రవిలకు ప్రశంసాపత్రాలు అందించారు. డిపో మేనేజర్ ముక్తేశ్వరరావు పాల్గొన్నారు.

## 'గడపగడపకు మనప్రభుత్వం'లో మంత్రిరజనీ



నాదెండ్ల, సెప్టెంబర్7, ప్రభాతవార్త: మండలంలోని గణపవరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె 2,3 వార్డులలో ఇంటింటికి తిరుగుతూ గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమపథకాల గురించి వివరించారు. అనంతరం ప్రతి ఇంటికి ప్రభుత్వంనుంచి చేకూరిన లబ్ధిని ముద్రించిన బుక్‌లెట్స్‌ను మంత్రి మహిళలకు అందచేశారు. వారితో మంత్రి మాట్లాడుతూ అన్నివిధాల అండదండలుగా ఉంటున్న జగనన్నకు రానున్న కాలంలో అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, వైసిపి నాయకులు సింగారెడ్డి కోటిరెడ్డి, కెల్లంపల్లి సుందరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, ఆ వార్డు కౌన్సిలర్ పిల్లి సాగర్, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## 30నుంచి గ్రామాల్లో వైద్యశిబిరాలు: మంత్రి రజనీ

చిలకలూరిపేట, సెప్టెంబర్7, ప్రభాతవార్త: గ్రామ గ్రామానికి వైద్యశిబిరాలు ఈనెల 30వతేదీనుంచి ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు.



గురువారం మంగళగిరిలోని ఏపిఐఐసి టవర్స్‌లో ఉన్న రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయంలో వైద్యశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రారంభించిన మరో గొప్ప కార్యక్రమం ఆరోగ్యసురక్ష అని ఇంటింటికి వాలంటీర్ల ద్వారా ఆరోగ్య సర్వే జరుగుతుం దన్నారు. గడపగడపకూ ఏఎన్ఎంలు, సిహెచ్ఓలు ఇళ్లవద్దకే వచ్చి వైద్యపరీక్షలు నిర్వహిస్తారని, సూపర్‌స్పెషాలిటి వైద్యసేవలు సొంత ఊరిలోనే పొందవచ్చునన్నారు. మొత్తం రూ120 కోట్లతో వైద్యశిబిరాలు నిర్వహిస్తామని, అవసరమైన రోగులకు పెద్ద ఆసుపత్రులలో ఉచితంగా వైద్యం అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇంట్లో ఆరోగ్యసమస్యలు ఉన్నవారిని గుర్తించి ఏఎన్ఎంలు క్లస్టర్ హెల్త్ అధికారులకు సమాచారం ఇస్తారన్నారు. ఈ వైద్య శిబిరాలు జరిగే సమయానికి అందరికీ ఆరోగ్య నివేదికలను ఏఎన్ఎంలు, సిహెచ్ఓలు సిద్ధం చేసి ఉంచుతారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటి కృష్ణబాబు, కమీషనర్ ఫ్యామిలీ వెల్ఫేర్ జె నివాస్, కమీషనర్ ఏవీవీపి వెంకటేశ్వర్లు, ఏపిఎంఎస్ఐడిసి ఎండి మురళీధరరెడ్డి, ఆరోగ్యశ్రీ సిఈఓ హరేంద్రప్రసాద్, డిఎంఈ నర్సింహం, డిహెచ్ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 22వ వార్డులో ఫించన్ల పంపిణీ

చిలకలూరిపేట, సెప్టెంబర్7, ప్రభాతవార్త: పట్టణంలోని 22వ వార్డు గాంధీపేటలో నూతనంగా మంజూరైన ఫించన్లను గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పంపిణీచేశారు.



దివ్వెల మల్లీశ్వరి, కాకుమాను లక్ష్మిసుజాత, గనసరి లక్ష్మినరసమ్మ, ఉట్ల కష్ణవేణి, కొండెబోయిన రాజ్యలక్ష్మి, రంగిశెట్టి విజయమ్మ, మునగపాటి అంజమ్మ, శిఖాకొల్లి కోటిరత్నంకు నూతనంగా ఫించన్లు మంజూరు అయ్యాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, షేక్ దరియావలి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గణపవరం కృష్ణాష్టమి వేడుకల్లో మంత్రి రజనీ



నాదెండ్ల, సెప్టెంబర్7, ప్రభాతవార్త: మండలంలోని గణపవరం గ్రామంలో కృష్ణాష్టమి పండుగను పురస్కరించుకొని గ్రామంలో పండుగ ఏర్పాట్లను ఘనంగా చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ముందుగా గ్రామస్థులు ఏర్పాటుచేసిన ఉట్టిని కొట్టి పండుగ వేడుకలను ప్రారంభించారు.

## సమస్యలు పట్టని ప్రభుత్వం : 'ప్రత్తిపాటి'

### మంత్రి రజనీ కనుసన్నల్లోనే చౌకబియ్యం ముఠాలు

చిలకలూరిపేట, సెప్టెంబర్7, ప్రభాతవార్త: పంచాయితీలు, స్ధానిక సమస్యల నిధులు దోచుకుంటున్న జగన్ ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల



కాలంలో పట్టణాలు, పల్లెలలో అభివృద్ధి పడకేసిందని ప్రత్తిపాటి తెలిపారు. పంచాయితీలు, మున్సిపాలిటీలకు కేంద్రం ఇచ్చే ఆర్థిక సంఘం నిధులను వైసిపి ప్రభుత్వం దారి మళ్లించిందని తెలిపారు. వైసిపి పాలనతో రాష్ట్రంలో ఎక్కడ చూసినా గుంతల రహదారులే దర్శనం ఇస్తున్నాయని, కనీసం ఆ గుంతలలో ఒక్క తట్టమట్టిపోసిన పాపాన పోలేదని అన్నారు. ముఖ్యమంత్రి చార్టర్డ్ విమానాలు, హెలికాప్టర్ల విహారానికి వందలకోట్లు ఖర్చుచేస్తున్నారే కానీ రోడ్లపై గుంతలు పూడ్చటానికి డబ్బులు లేవంటారని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. పట్టణంలోని గురువారం నిర్వహించిన బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి ఇంటింటికి వెళ్లి మినీమేనిఫెస్టో గురించి వివరించి వాటి కరపత్రాలను అందచేసి వచ్చేఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని కోరారు. టిడిపికి ఓటు వేస్తే పిల్లల భవిష్యత్‌తోపాటు రాష్ట్రంకూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం అక్కడ నిర్వహించిన ప్రజావేదిక సమావేశంలో మాట్లాడుతూ మంత్రి రజిని పాలన గాలికి వదిలేసారని, ఆమెకు దోచుకోవడంపై తప్ప అభివృద్ధిపై ధ్యాసలేదని విమర్శించారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధే తప్ప వైసిపి పాలనలో చేసిన పనులు ఏమీలేవని విమర్శించారు. మంత్రి రజిని కనుసన్నలలోనే చౌకబియ్యం మాఫియా, ముఠాలు ఇష్టారాజ్యంగా దోపిడికి పాల్పడుతున్నాయని, చౌకబియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలుతుందని, కప్పం మాత్రం రజిని ఖాతాకు వెళుతుందని విమర్శించారు. కేబుల్‌టీవి మొత్తాన్ని మంత్రి రజిని కుటుంబం హస్తగతం చేసుకుందని, వినియోగదారులనుంచి వసూలుచేసిన నగదులో సగానికి పైగా మంత్రి కుటుంబానికే వెళుతుందని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే 18సంవత్సరాలు నిండిన ప్రతిమహిళకు ఆడబిడ్డనిధికింద నెలకు రూ 1500 నేరుగా మీ ఇంటికే అందిస్తామన్నారు. ప్రతి కుటుంబానికి ఏడాదికి ఉచితంగా 3 వంటగ్యాస్ సిలెండర్లు, మహిళలకు ఆర్‌టిసి బస్‌లలో ఉచిత ప్రయాణం వంటి మరెన్నో సంక్షేమపథకాలు అందుతాయని తెలిపారు. వచ్చే ఎన్నికలలోపు పట్టణంలోని అన్ని వార్డులలో టిడిపి బలమైన శక్తిగా ఏదిగేలాగా కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, యూనిట్‌ఇన్‌చార్జి మురకొండ మల్లిబాబు, టిడిపి నాయకులు ఆళ్ల సీతారామిరెడ్డి, ఒంటిపులి వెంకట్, రాయి పద్మ, శిఖా నాగరాజు, వి సాంబశివరావు, పట్టణ ప్రముఖ టిడిపి నాయకులు పాల్గొని ప్రసంగించారు.

## ప్రకృతి వ్యవసాయ రైతులు ఏటియం మోడల్ విధానంలో పంటలను సాగుచేయాలి



యడ్లపాడు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : ప్రకృతి వ్యవసాయం సాగుచేస్తున్న రైతులు ఏటియం మోడల్ విధానంలో పంటలను సాగుచేయడం వల్ల రైతులకు ఖర్చుతగ్గి దిగుబడులు మరియు అదాయాలు సమకూరుస్తాయని పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె అమలకుమారి తెలిపారు. మండల పరిధిలోని చెంఘీస్కాన్‌పేట గ్రామంలోని నరసింహారావు సాగుచేస్తున్న ఏటియం మోడల్ పంట పొలాన్ని పరిశీలించారు. ఒక ఎకరం పొలంలో ప్రధాన పంటగా ప్రత్తి, దానితోపాటు అంతర పంటలుగా మునగ, చిక్కుడు, కంది, బెండ, వంగ సాగుచేస్తూ క్యారెట్టు, బీట్‌రూట్, ముల్లంగి పంటలతోపాటు పంట మధ్య భాగంలో తోటకూర, పాలకూర, చుక్కకూర, మిరప, ఈ విధానం వల్ల భూసారం పెరుగుతుందన్నారు, మోడల్ మేకర్ నరసింహారావు, డిపిపి భవాని, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



వినుకొండ, సెప్టెంబర్7, ప్రభాతవార్త: స్థానిక వెల్లటూరు రోడ్డులోని సంతాన వేణుగోపాలస్వామి ఆలయం నందు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వేదపండితుల చేత విశేష అభిషేకాలు, పూజా కార్యక్రమాలు చేశారు. స్వామి మూలవిరాట్‌కు వెండి తొడుపుని చేయించిన దాత ప్రముఖ సివిల్ ఇంజనీర్ బిల్డర్ పిట్టముసుల లింగరాజు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు నిర్వహించారు. కనపర్తి వెంకట్రావు ఆధ్వర్యంలో భక్తులకు భారీ అన్నదానం చేశారు.

## లగడపాటి దాతృత్వం



వినుకొండ, సెప్టెంబర్7, ప్రభాతవార్త: ఈపూరు మండలం అగ్నిగుండాల గ్రామానికి చెందిన తెదేపా నాయకులు మేదరమెట్ల రామకృష్ణ 5 ఏళ్లుగా పక్షవాత అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎన్ఆర్ఐ లగడపాటి సుబ్బారావు వారికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10వేలు ఆర్థిక సహాయాన్ని తన తండ్రి డిఎల్‌డిఏ చైర్మన్ లగడపాటి వెంకట్రావు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాలయ్య, మాజీ డిసి చైర్మన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం



వినుకొండ, సెప్టెంబర్7, ప్రభాతవార్త: స్థానిక కొత్తపేట నందు గల బ్యాంకు ఆఫ్ ఇండియా ఆవరణ యందు బ్యాంకు 118వ వ్యవస్థాపక దినోత్సవ, వినుకొండ బ్రాంచ్ 11వ వార్షికోత్సవ సంబరాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బ్రాంచ్ ల్యాండ్ లార్డ్ అన్నప్రగడ సూర్య ప్రకాష్‌రావు, బ్రాంచ్ మేనేజర్ యర్రబోలు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు. కేక్ కట్ చేసి ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు పంచి పెట్టారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు లాయర్ సైదారావు, ఎల్ అంజిరెడ్డి, వి. లింగమూర్తి, జాస్తి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు నిర్మల విద్యార్థులు ఎంపిక



వినుకొండ, సెప్టెంబర్7, ప్రభాతవార్త: గత నెల గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియం లోని జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో స్థానిక నిర్మలా స్కూల్ విద్యార్థులు శివపార్వతి, వెంకటరెడ్డి, టి. వైష్ణవిలు 300, 100, 600 మీటర్ల పరుగుపందెంలో ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి ప్రతిభ కనబర్చారు. ఎం శివపార్వతి ఈ నెల 20 నుంచి 23వ తేది వరకు ఏలూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననుందని పేర్కొన్నారు. ఈ మేరకు స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## గోడప్రతుల ఆవిష్కరణ



వినుకొండ, సెప్టెంబర్7, ప్రభాతవార్త: కొండపై వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వరస్వామి పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం 8వ తేది పురస్కరించుకొని కమిటీ సభ్యులు గోడప్రతుల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ గౌరవాధ్యక్షులు పెండ్యాల పుల్లారావు, అధ్యక్షులు పులిపాటి రామారావు, జాజుల మాల్యాద్రి, గంధం బాలిరెడ్డి, దండు చెన్నయ్య, ములకా రామతులసిరెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ...భవిష్యత్తుకు గ్యారెంటీ



నూజెండ్ల, సెప్టెంబర్7, ప్రభాతవార్త: మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మీసాల మురళీకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని ఐనవోలు, చెరుకుంపాలెం గ్రామాల్లో బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. తెదేపా నాయకులు ఇంటింటికి తిరుగుతూ తెదేపా అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయబోయే సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. మాజీ జెడ్పిటిసి ముండ్రు సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమవుతుందన్నారు. మహాశక్తి పథకం ద్వారా 18 ఏళ్ళు నిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి కింద రూ. 1500, తల్లివందనం పథకం ద్వారా ఎంత మంది ఉంటే అంతమంది పిల్లలకు ఏడాదికి రూ. 15000 చొప్పున అలాగే దీపం పథకం ద్వారా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ యువతకు రూ. 3వేలు నిరుద్యోగ భృతి వంటి పథకాలు తెదేపా అమలు చేయనుందన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకుల రావుల బుజ్జి, దగ్గుపాటి లింగయ్య, తోక రామారావు, జడ్డా అక్కయ్య, కె. వెంకటేశ్వర్లు, జెడ్డా సుబ్బారావు, జెడ్డా మల్లయ్య, రావెళ బుల్లయ్య, మాజీ ఎంపిటిసి తోక శ్రీను, కంచుమాటి నరేష్, అప్పిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు



యడ్లపాడు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా పలు వేణగోపాలస్వామి దేవాలయాలు భక్తులతో గురువారం రద్దీగా మారాయి. మండల పరిధిలోని పలుగ్రామలలోని దేవాలయాలతోపాటు చరిత్ర ప్రసిద్ధి చెందిన చెంఘీస్కాన్‌పేట గ్రామంలోని శ్రీ వెన్నముద్దల వేణుగోపాలస్వామి దేవాలయంలో భక్తులు అధికంగా పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించినట్లు అలయ అర్చకులు పరుచూరి సత్యనారాయణాచార్యులు తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో పారాయణ కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు మోడికారం, అటుకులు, వెన్న ప్రసాదంగా అందజేశారు. సాయంత్రం అలయ ప్రాంగణంలో ఉట్టి మహోత్సవాన్ని ఏర్పాటుచేయగా గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ



చిలకలూరిపేటటౌన్, సెప్టెంబర్7, ప్రభాతవార్త: పట్టణంలోని 37వ వార్డులో నూతనంగా మంజూరుఅయిన ఫించన్లను గురువారం చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వార్డు టిడిపి కౌన్సిలర్ పాములపాటి శివకుమారి చేతులమీదుగా అందచేశారు.

# దళితుల సంక్షేమం తెదేపా పాలనతోనే సాధ్యం

బాపట్ల సెప్టెంబర్ 7,ప్రభాతవార్త : ప్రజా సేవే పరమావధిగా వేగేశన ఫౌండేషన్ ను ప్రారంబించి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వేగేశన ఫౌండేషన్ చైర్మన్,టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పట్టణంలోని 1వ వార్డు బేతని కాలనీలో తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో గురువారం మీ

**ప్రజాసేవే పరమావధిగా వేగేశన ఫౌండేషన్ స్థాపన**
**-టిడిపి అధికారంలోకి రాగానే ఎస్సీ,ఎస్టీ కార్పోరేషన్ ద్వారా దళితులకు రుణాలు**
**- మీ మాట-నాబాట..లో వేగేశన నరేంద్రవర్మ**



మాట నా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వేగేశన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం దళితుల అభివృద్ధి,సంక్షేమం కోసం విశేషంగా కృషి చేసిందన్నారు. దళితులు ఓట్లతో గద్దెనెక్కిన జగన్ టిడిపి అమలు చేసే అనేక పదకాలను నిలిపి దళితులకు ద్రోహం చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న వ్పుడు ఎస్సీ,ఎస్టీ కార్పోరేషన్ ద్వారా దళితులకు సబ్సిడీపై రుణాలు ఇచ్చేవారన్నారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు దళిత వాడల్లో సిసి రోడ్లు,మంచినీటి సరఫరా కోరకు పైపు లైన్‌లు,అంబేద్కర్ భవనాన్ని నిర్మించయడం జరిగిందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నిలిపివేసిన పథకాలన్నిటించి అమలు చెయడంతో పాటు ధళిత జాతి అభివృద్ధి కోసం మరిన్ని పథకాలు ,రాజకీయ అవకాశాలు కల్పిస్తామన్నారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ పేరుతో తెలుగుదేశం పార్టీ కే ంద్ర కార్యాలయం నుంచి వచ్చిన ప్రతాల్లో కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అకుటుంబాలకు అందే సంక్షేమ లబ్ధివివరాలు తెలియజేస్తామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బాపట్ల పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత నాదేనన్నారు. అనంతరం మీ మాట నా బాట కార్యక్రమంలో బాగంగా వార్డులలోని ప్రతి ఇంటికి తిరిగి మహిళలకు చీర,నిత్యావసర సరుకుల సంచి కరపత్రాలను అందించారు. ఈ క్యాక్రమంలో రాష్ట్ర పార్టీ కార్య నిర్వహణ కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ,గొలపల శ్రీనివాస రావు,వార్డు అధ్యక్షులు సోముల ప్రసాద్,నాయకులు కావూరి శ్రీనివాసరెడ్డి,పరీద్ మస్తాన్, గోవింద్,కాలింత దీలీప్,పరిశారమేష్‌గౌడ్,వెంకటరావు,సూరగాని శేఖర్,గారా అశోక్,ఏ.శ్రీను,కె.రమేష్,ఆర్ వీరబ్రహ్మం, ఎం.ముస లయ్య ,ఎస్ మురళీ,ఏసేబు,మహిళా నాయకులు పల్లం సరోజిని, సుజాత,రాణి,వి.సుజాత,రుక్మిణి,రమాదేవి,లక్ష్మికుమారి,రజనీ,వార్డు ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## పెదవడ్లపూడి సత్య షిర్డీనాథుడికి పురందేశ్వరి పూజలు

మంగళగిరి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : మండల పరిధిలోని పెదవడ్లపూడి గ్రామంలోని భగవాన్ శ్రీసత్య షిర్డి సాయిబాబా మందిరానికి ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరీ శ్రీకృష్ణాష్టమి సందర్భంగా బాబా వారికి మందిర ఆవరణలో గల శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు.గోశాలలో గోపూజ కార్యక్రమంలో పాల్గొని గోవులకు ఆహారం అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ గుంటూరు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పాతూరు నాగభూషణం,గుంటూరు జిల్లా పార్లమెంట్ బిజెపి అధ్యక్షుడు పాటిబండ్ల రామకృష్ణ, మండల,జిల్లాస్థాయి బిజెపి నాయకులు,ఆలయ కార్యదర్శి పాతూరి శ్రీనివాసరావు,గ్రామపెద్దలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పంటకాలువలు, మురుగు కాలువలను బాగుచేయించాలి



రేపల్లె, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :డెల్టా ప్రాంతంలో దిగువ భూములలో వరిపంటకు సాగునీరు అందకపోవటం, డ్రైన్‌లలో మురుగునీరు పారుదల లేకపోవటం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపియం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ అన్నారు. గురువారం స్థానిక సిపియం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందక పంటలు ఎండిపోతునాన్నయన్నారు. మరో ప్రక్క అధిక వర్షాలు వచ్చినప్పుడు డ్రైన్‌లలో మురుగునీరు పారుదల లేక పంటలు మునిగిపోవటం జరుగుతుందన్నారు. దీంతో రైతుల లబోదిబోమంటున్నారన్నారు. గతంలో సీజన్ ప్రారంభానికి ముందే పంటకాలువలు మురుగు కాలువలను అభివృద్ధి చేసేవారని అవి చేయకపోవటంతో కొంతమంది రైతులు ఎంపి మోపిదేవి వెంకటరమణరావుకు సమస్య చెప్పటంతో స్పందించిన మోపిదేవి కొంత సమస్యను పరిష్కరించటం జరిగిందనా న్నరు. పూటుకాడ తొలగించకపోవటంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అధికారులు స్పందించి పంటకాలువలు, డ్రైనేజీలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపియం నాయకులు కె.ఆశిర్వాదం, కె.గోపి, కె.రమేష్ తదితరులు పాల్గొనా న్నరు.

## పెరిగిన వినాయక విగ్రహాల ధరలు

రేపల్లె, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :ఈ నెల 18, 19వ తేదీలలో జరగనున్న వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని రాజేష్ థియేటర్ ఎదుట వినాయక ప్రతీమలను అమ్మకానికి వుంచారు. ఈ



సందర్భంగా వినాయక ప్రతీమలు ఏర్పాటు చేసినవారిని వివరాలు అడుగగా గత సంవత్సరం కన్న రేట్లు బాగా పెరిగాయని ఖర్చులు పెరగటంతో రేట్లు పెంచక తప్పలేదన్నారు. పెద్ద విగ్రహాలు గతంలో రూ.25వేలు ఈ సంవత్సరం రూ.35వేలకు పెరిగిందన్నారు. అన్ని విగ్రహాలకు సుమారు రూ.3వేల నుండి రూ.5వేల వరకు రేట్లు గతం కన్న పెరిగాయని వారు తెలియచేశారు.

## రోడ్డుప్రమాదంలో భార్య మృతి...భర్త గాయాలు

రాజుపాలెం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : రాజుపాలెం ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో భార్య మృతిచెందగా భర్తకు గాయాలైన సంఘటన గుంటూరు - మాచర్ల రహదారిపై మండల పరిధిలోని అనుపాలెం గ్రామ సమీపంలో ఉన్న బెల్లంకొండ బ్రాంచ్ కెనాల్ వద్ద గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. సేకరించిన వివరాలు ఇలా ఉన్నాయి. బెల్లంకొండ మండలం మాచాయపాలెం గ్రామానికి చెందిన మురికిపూడి ఏసమ్మ (50) తన భర్త యాకోబుతో కలిసి చిన్న కుమార్తె ఉంటున్న జానపాడుకు బయలుదేరారు. మార్గమధ్యలోనే అనుపాలెం సమీపంలో ఉన్న బెల్లంకొండ బ్రాంచ్ కెనాల్ దాటుతుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు అతివేగంతో వచ్చి ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ఏసమ్మ అక్కడికక్కడే మృతిచెందగా యాకోబుకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న స్థానిక ఎస్.ఐ. నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నారు.



**ఇరుగు-పొరుగు**

## బందరు రోడ్డులో వాణిజ్యప్రకటనల బోర్డుల తొలగింపు

విజయవాడ,కార్పొరేషన్,సెప్టెంబరు 7,ప్రభాతవార్త: అనుమతి లేకుండా బందరు రోడ్డులో ఏర్పాటు చేసిన అడ్వర్‌టైజ్‌మెంట్ బోర్డులను పట్టణ ప్రణాళికాధికారి వసీంబేగ్ అధ్వర్యంలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది తొలగించారు. సిటీ ప్లానర్ ప్రసాద్,డిసిపి ఆదేశాల




మేరకు పట్టణ ప్రణాధికారి వసీం బేగ్ పర్యవేక్షణలో గురువారం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వార్డ్ ప్లానింగ్ సెక్రటరీ నేతాజీ తదితర సిబ్బంది బందరు రోడ్డులో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ప్రకటనల బోర్డులను తొలగించారు.

## గడపగడపకు ఓటర్ల జాబితా పరిశీలన

నందిగామ,సెప్టెంబరు 7, ప్రభాతవార్త : నందిగామ పట్టణ పరిధిలో ఇంటింటి ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని ఏఈఆర్‌వో, మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జయరామ్ గురువారం పట్టణంలో పలువార్డుల్లో పర్యటించారు. పోలింగ్‌స్టేషన్ 80-105 పరిధిలో ఫామ్ సెవెన్ దరఖాస్తులను డోర్ టు డోర్ తనిఖీ చేశారు. ఫారం సెవెన్‌లో నమోదు చేసిన మరణ, పర్మినెంట్ మైగ్రేషన్ మొదలగున్నవి ఓటర్ జాబితాను పరిశీలించారు. వోటర్ జాబితాలో మార్పులు చేర్పులు నిమిత్తం అందిన ధరఖాస్తులను పరిష్కరించడంలో సక్రమమైన రికార్డులను నమోదు చేసుకోవాలని అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో లెవెల్‌స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పేదల భూములకు సాగునీరు అందించాలి..

నందిగామ,సెప్టెంబరు 7, ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ మండలం రుద్రవరం గ్రామం వద్ద సుమారు 17 సంవత్సరాల క్రితం ఏపిఐడిసి వైరా ఏరు ఒడ్డున స్కీము నిర్మాణం జరిగింది. నిర్మాణ సమయంలో గ్రామ ఎస్సీ మాదిగ కులస్తులకు 30 ఎకరాలు ఆయకట్టు ఉంది. ఎస్సీలకు ప్రత్యేకంగా ఒకవాల్ కేటాయించడం జరిగింది. ఆ వాల్ ద్వారా ఎస్సీ భూములు పండించుకొనుచూ ఇప్పటివరకు జీవనం సాగిస్తున్నారు. ఆ స్కీమ్‌పై పనిచేసిన ప్రెసిడెంట్ ఎస్సీ వారికి నీరు రాకుండా చేస్తున్నారు. ప్రస్తుత స్కీమ్ ప్రెసిడెంట్ నాదెండ్ల శ్రీనివాస్ చౌదరి (నాని), ఎస్సీ, ఎస్టీ వారికి నీరు ఇవ్వనని మాకు నీరు వచ్చే వాల్‌ను డమ్మీ చేశారు. అదేంటి అని డాక్యుమెంట్ రైటర్ అడుగగా నేను మీకు నీరు వదలను మీ ఎస్సీ వారికి నీరు వదిలితే మా అగ్రవర్ణాలకు నీరు చాలదని, మావి ఆరుదల పొలాలు అని మీవి మాగాణి భూములని చెబుతూ మీకు వాలు వదలనని నీటి సరఫరా నిలిపివేశారు. ఈ విషయాన్ని ఎపి ఐడిసి, డిఈ, ఏఈకి తెలియచేసినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని దళిత రైతులు వాపోయారు.

## శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే శంకరరావు



అమరావతి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : మండలంలోని మల్లాది శివారు గ్రామం పొందుగలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. గాయత్రీ తీర్థం, శ్రీ రామకృష్ణ శాంతి ఆశ్రమం ఆధ్వర్యంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శోభాకలశయాత్రలో పాల్గొని శ్రీ రాజసూయ మహాయజ్ఞంలో పాల్గొన్నారు. కృష్ణుని బోధనలు మానవ కళ్యాణానికి ఎంతో దోహదం చేస్తాయని ఎమ్మెల్యే శంకరరావు అన్నారు.

## జలాల్‌పురం, కంభంపాడులో కృష్ణాష్టమి వేడుకలు

పెదకూరపాడు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : పెదకూరపాడు మండలం జలాల్‌పురం, కంభంపాడు గ్రామంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు మానవాళి ధర్మాన్ని ఎలా పాటించాలో, ధర్మాన్ని పాటించితే అది మనల్ని ఎలా కాపాడుతుందో చక్కగా చెప్పారని కృష్ణతత్వం పాటించినట్లయితే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఉల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు.



## ఆకట్టుకున్న శ్రీకృష్ణుని ప్రత్యేక అలంకరణ

పెదకూరపాడు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : మండల పరిధిలోని బలుసుపాడు గ్రామంలో గురువారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక గురువులు నుదురుపాటి శేషగిరిశర్మ పాల్గొని శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి అత్యంత అద్భుతమైన వ్యక్తిత్వం, వికాసం గ్రంథంగా భగవద్గీత ఎంతో దోహదపడుతుందని శ్రీకృష్ణుడు కురుక్షేత్రములు అర్జునుడికి తెలిపిన గీతాసారం అన్ని సమస్యలను మూలాధారంగా ఉందని అన్నారు. అనంతరం ఉట్టిని ఏర్పాటు చేసి భక్తులచే వుట్టిని కొట్టారు. వివిధ వేషదారణలో చిన్నారులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు వందలాదిగా పాల్గొని శ్రీకృష్ణ భగవాన్ కు పాత్రులయ్యారు.



## ఘనంగా భాగవత సాప్తాహిక యాగం

అమరావతి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : మండలంలోని పొందుగల గ్రామంలో భాగవత సాప్తాహిక యజ్ఞాన్ని నిర్వహించారు. పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కార్యక్రమంలో పాల్గొన్నారు. పవిత్ర కృష్ణానదీ తీరాన కొన్ని సంవత్సరాల క్రితం లభించిన రుక్మిణిదేవి సత్యభామ సమేత శ్రీకృష్ణ విగ్రహములు లభించిన స్థలంలో గాయత్రి తీర్థం శ్రీ రామకృష్ణ శాంతి ఆశ్రమం విశ్వమాత గాయత్రి ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఏడు పగళ్ళు, ఏడు రాత్రులు నిర్వహిస్తున్న భాగవత సాప్తాహిక యజ్ఞం గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని గ్రామాలతో పాటు జిల్లా వ్యాప్తంగా భక్తులు అధిక



సంఖ్యలో తరలివచ్చి యజ్ఞ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విశ్వమాత గాయత్రి ఫౌండర్ ట్రస్టీ గౌతమి మాత ఆధ్వర్యంలో మందలాది మంది దంపతులు యజ్ఞ పూజా కార్యక్రమాలలో పాల్గొని భక్తి పారవశ్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమి మాత మాట్లాడుతూ స్త్రీలు, పురుషులు కులం, మతం, చిన్న పెద్ద తేడా లేకుండా గాయత్రి మంత్రాన్ని ప్రజలందరూ ఉపదేశించి ఆంధ్ర రాష్ట్ర ప్రజల సౌభాగ్యం, సిరి సంపదలు, శాంతి, సమృద్ధితో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ముందుకు పయనించాలని ప్రగాఢ సంకల్పంతో అలాగే 2024 సంవత్సరంలో అమెరికా అగ్రరాజ్యం కాదు భారతదేశం అగ్రరాజ్యంగా గుర్తింపు పొంది ప్రపంచ దేశాల్లో పేరు ప్రఖ్యాతలు సాధిస్తుందని ఆమె భక్తులకు తెలిపారు. పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పూజల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శ్రీకృష్ణభగవానుని బోధనలు మానవ కళ్యాణానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. రాష్ట్రం సుభిక్షం కొరకు ఇలాంటి మహత్తర యజ్ఞం నిర్విఘ్నంగా తలపెట్టిన ట్రస్ట్ నిర్వాహకులను ఆయన అభినందించారు.

## హిస్టరీ విభాగంలో డాక్టరేట్ ప్రదానం



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు7, ప్రభాతవార్త: వర్సిటీలోని హిస్టరీ విభాగంలో పరిశోధన చేసినందుకు బెజ్జం ప్రకాశంకు పీహెచ్‌డి డిగ్రీని ప్రదానం చేసినట్లు రీసెర్చ్‌సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.కిరణ్మయి తెలిపారు. బెజ్జం ప్రకాశంకు పరిశోధనలో పర్యవేక్షకులుగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్.స్వరూపరాణి వ్యవహరించారు.

## పండుగ సీజన్‌కు హృదయాన్ని గెలుపొందడం ఖాయం

విజయవాడ, సెప్టెంబరు 7, ప్రభాతవార్త: 100 ఏళ్ల చరిత్ర కలిగిన బ్రిటీష్ ఆటోమొబైల్ బ్రాండ్ అయిన ఎంజి మోటార్ ఇండియా ఎంజి ఆస్టోర్ ఇండియాస్ మోస్ట్ అడ్వాన్స్‌డ్ ఎస్యువి బ్లాకర్న్ ఎడిషన్ విడుదల చేసింది. రాబోయే పండుగ సీజన్‌కు దేశం మొత్తం సిద్ధమవుతున్నందున ఎంజి మోటార్ ఇండియాలో కస్టమర్లు తమ ప్రస్తుత వాహనాలను టెక్-ఎనేబుల్డ్ కార్లతో అప్‌గ్రేడ్ చేయాలని చూస్తున్న వారి హృదయాన్ని గెలుపొందడం ఖాయమని సంస్థ డిప్యూటీ ఎండి గౌరవ్ గుప్తా అన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో ఉట్టికొట్టిన 'కన్నా'

సత్తెనపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది, రాజుపాలెం మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పూజల వెంకట కోటయ్య ఆధ్వర్యంలో జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉట్టికొట్టి వేడుకలను ప్రారంభించారు. అనంతరం శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కన్నా వెంట పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.



## రాష్ట్రంలో వైకాపా గ్రాఫ్ పడిపోయింది : కన్నా

సత్తెనపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : రాష్ట్రంలో వైకాపా గ్రాఫ్ పడిపోయిందని టిడిపి నాయకులు, మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకర్లతో ఆయన మాట్లాడారు. గణనాధుని విగ్రహాలు పెట్టే విషయంలోనూ వైకాపా రాజకీయాలు చేస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ వారి ఓట్లు తొలగించే విధంగా కుట్ర చేస్తున్నారన్నారు. లోకేష్‌కు వస్తున్న ఆదరణ చేసి ఓర్వలేకపోతున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలు టిడిపికి పట్టం కడతారని తెలిపారు. నియోజకవర్గంలో రాంబాబు వంటి వారు ఎన్ని కుతంత్రాలు చేసినా తమ గెలుపును అడ్డుకోలేరని కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల ఆదినారాయణ, చలపతిరావు, శ్రీనివాసరావు, వెంకటస్వామి, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.



## కోదండ రామాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

సత్తెనపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : కోదండ రామాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. రామాలయం భక్త బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆత్మకూరి వెంకట హరేరామ చెంచయ్య ప్రత్యేక కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఆలయంలో ఉదయం నుండే పెద్ద ఎత్తున సందడి నెలకొంది. భక్తులతో ఆలయ ఆవరణ కిటకిటలాడింది. స్వామివారి దర్శనంతో పాటు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.



## గ్రామసర్వేయర్లతో అధికారుల సమీక్ష

సత్తెనపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : సత్తెనపల్లి తహశీల్దార్ కార్యాలయంలో గురువారం రెవిన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ సురేష్ ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. సమావేశంలో రీసర్వే, నీటి తీరువా వసూలు చేయడం, జగనన్నకు చెబుదాం, మీసేవ పెండింగ్ అంశాలు, స్పందన తదితర అంశాలపై మాట్లాడారు. ఖచ్చితంగా ఆయా అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా తహశీల్దార్ సురేష్ అధికారులకు, సిబ్బందికి సూచించారు.



## ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని వినతి

సత్తెనపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : రానున్న పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా టిడిపి ఎం.పి.లు మాట్లాడాలని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణకు గురువారం ఎమ్మార్పీయస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణమాదిగ ఆదేశాల మేరకు సత్తెనపల్లికి వచ్చినట్లు తెలిపారు. కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తమ అధిష్ఠానం దృష్టికి ఈ విషయాలను తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.నాగరాజు, ఆర్.సురేష్, సత్యం, నరసింహారావు, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## వాహనాల రద్దీతో మండల ప్రజలు ఇక్కట్లు

పెదకూరపాడు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : మండల కేంద్రంలో వాహన రద్దీతో మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై పార్కింగ్ చేసే వాహనాలపై చర్యలు తీసుకోవాలని సంబంధితశాఖ అధికారులను స్థానిక ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రంలోని ప్రియా హోటల్ సెంటర్ ఎదురు,



లగడపాడు రోడ్డు సమీపంలో ఉదయం, సాయంత్రం వేళల్లో నిత్యం రద్దీగా ఉంటుందని ప్రజలు తెలిపారు. ట్రాఫిక్ సమస్యను అరికట్టేందుకు ఉదయం, సాయంత్రం వేళల్లో కచేరి సెంటర్ ప్రీ హోటల్ సెంటర్‌లో ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

